W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

23-4-2025



10

'కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుకు

## ముగిసిన తుది అంకం

కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం, పాల్వంచ మున్సిపా లిటీలు, సుజాతనగర్ మండల పరిధిలోని కోమటిపల్లి, నిమ్మలగూడెం, మంగపేట, నాయకుల గూడెం, సుజాత నగర్, నర్సింహసాగర్, లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయ తీలను కలుపుతూ కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన కృషి తుది అంకానికి చేరింది.



10

## 5 రోజులు బి అలర్ట్

- తెలంగాణలో మితిమీరిన ఎండలు
- ప్రాణాలకు ముప్పు మారిన వడదెబ్బ
- ఉష్ణోగ్రతతో ఊపిరాడని గుండెదడ
- రోజురోజుకీ పెరుగుతున్న వేడి భయం

ఇంటర్ సెకండ్ ఇయర్ ఫలితాలలో

## స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన గ్రీష్మ



10




03

# ఇంటర్ ఫలితాల్లో జిల్లా ప్రతిభ

## రాష్ట్రవ్యాప్తంగా మూడో స్థానంలో ఖమ్మం

### ఇంటర్ ఫలితాల్లో 76.81 శాతం ఉత్తీర్ణత



ఖమ్మం, మహా

2025 ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఖమ్మం జిల్లా విద్యార్థుల ప్రతిభ ఓ అద్భుతగాథగా నిలిచింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల నుంచే అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదవడం అనేది ప్రభుత్వ విద్యా వ్యవస్థకు పరిపూర్ణ న్యాయం చేసిన ఘట్టంగా భావించాలి. ముఖ్యంగా బాలికలు సాధించిన అత్యద్భుత విజయాలు, రాష్ట్ర స్థాయిలో ఖమ్మం జిల్లా ప్రభుత్వ కళాశాలలు సాధించిన ఘనతలు ఇప్పుడు ప్రతి విద్యార్థి, తల్లిదండ్రుల్లో ఆశ, ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నాయి. ఈ ఫలితాల వెనుక కేవలం విద్యార్థుల ప్రయత్నమే కాదు, ఉపాధ్యాయుల అంకితభావం, విద్యాశాఖ సమన్వయంతో కూడిన ప్రణాళికాబద్ధమైన బోధనా విధానం, అధికారుల పర్యవేక్షణ కూడా కీలక పాత్ర పోషించాయి. ఫలితాల ప్రకటన అనంతరం రీ వెరిఫికేషన్, రీకౌంటింగ్, అడ్మిషన్ షెడ్యూల్ వంటి కీలక అంశాలపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయం నుంచి స్పష్టత ఇవ్వడం విద్యార్థుల భవిష్యత్తును మరింత నిర్దిష్టం చేస్తోంది.

# కొత్త ఆర్ఓఆర్ చట్టంతో భూ సమస్యల పరిష్కారం

## ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాలు

## రఘునాధపాలెం రైతు వేదికలో జిల్లా కలెక్టర్

**ఖమ్మం, ఏప్రిల్- 22, మహా:** ప్రభుత్వం అమలు చేయనున్న భూ భారతి – కొత్త ఆర్ఓఆర్ చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం రఘునాధపాలెం గ్రామ రైతువేదికలో రఘునాధపాలెం మండలానికి సంబంధించి భూ భారతి –కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయన్నారు. భూమి ఎక్కడ, కొలతలు అధునాతన జిపిఎస్ ప్రక్రియ తో మరొకసారి సర్వే చేపట్టి, కొలతలు, హద్దులు శాశ్వతంగా నిర్ణయించడం, ఆ తర్వాత యాజమాన్యం నిర్ధారించడం చేపట్టడం జరుగుతుందన్నారు. కొనుగోలు రిజిస్ట్రేషన్ ద్వారా అయితే, తహసీల్దార్ కార్యాలయంలోనే ప్రక్రియ పూర్తవుతుందని, రిజిస్ట్రేషన్ కానప్పుడు విచారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులకు విచారణ చేసి, సంబంధిత అందరికి నోటీసులు జారీచేసే, ఆ తదుపరి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. వారసత్వం ద్వారా భూమి ఉంటే, కుటుంబ సభ్యులందరు ఒప్పుకుంటే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. 12 సంవత్సరాలుగా పొజిషన్లో ఉండి, సమగ్ర విచారణ చేపట్టి, నిజంగా పేదవారైతే పట్టాలు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. అటవీ భూములకు సంబంధించి జాయింట్ సర్వే చేపట్టి, సమస్యల పరిష్కారం చేస్తామన్నారు. నిషేధిత భూముల విషయంలో



### సహాయక కేంద్రాన్ని ఏర్పాటు

కోర్టులకు దరఖాస్తు చేసుకోవడానికి, న్యాయ సహాయం పొందడానికి చర్యలు చేపడతామన్నారు. భూ సమస్యల దరఖాస్తులు చేసేప్పుడు తప్పులు చేస్తున్నట్లు, వీటిని నివారించడానికి దరఖాస్తుదారునికి సహాయం కొరకు కలెక్టరేట్‌లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్డీవో, మండల తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ అన్నారు.

### ప్రతి సలహాను తీసుకొంటాం

రాష్ట్రం అంతటికీ ఒకేలా కాకుండా, విభిన్న ప్రాంతాలకు వేర్వేరు సమస్యలు వుంటాయని కలెక్టర్ అన్నారు. అవగాహన సదస్సులో రైతులు ఇచ్చే ప్రతి సూచన, సలహాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. రైతులు, భూ యజమానులు సంతోషంగా ఉండేలా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తుందని, కౌలు కౌలు రైతుల విషయంలో ప్రభుత్వం నుండి వచ్చే ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు.

స్థలం, విస్తీర్ణం, పట్టా అన్ని ఉంటే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాధపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో అశోక్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర రెడ్డి, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్య కొనుగోలు వేగవంతం చేయాలి

**ఖమ్మం, ఏప్రిల్- 22:మహా:** కొనుగోలు కేంద్రాలకు రైతుల వద్ద నుంచి వచ్చిన వెంటనే ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలించి పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ముదిగొండ మండలంలో పర్యటించారు. మేడేపల్లి గ్రామంలో పిఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆనతరం బైక్ పై ప్రయాణించి ఐకేపి సమక్షంలో నడుస్తున్న కొనుగోలు కేంద్రాలలో నిర్వహణ రిజిష్టర్లు,



ధాన్యం తేమశాతం, గన్నీ బ్యాగుల వివరాలు పరిశీలించారు.

## రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను వేగంగా పూర్తి చేయండి

### ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి



**ఖమ్మం - మహా:** జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం పరిశీలించారు. స్టేషన్ లోపల కొత్తగా చేపట్టిన ఎస్కులేటర్ల నిర్మాణ పనుల పురోగతిని.. ఎస్ఎస్ఈ అఖిల్, సీసీఐ ఎండీ.జావిద్, ఇతర రైల్వే అధికారులు మోహన్ కుమార్, అనిల్ కుమార్ తదితరులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో..: కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు, ఐఎన్టీయూ సీ నాయకులు, మున్సిపల్ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సరీలో మొక్కల సంరక్షణ పరిశీలన



**ఖమ్మం - మహా:** నగరపాలక సంస్థ పరిధిలోని నర్సరీని హార్టికల్చర్ అధికారి బెల్లం రాధిక ఈరోజు సందర్శించారు. మొక్కల పెంపకం పద్ధతులను పరిశీలించిన ఆమె, వాటి పెరుగుదల, సంరక్షణ పద్ధతులను పరిశీలించి . మొక్కలకు తగిన నీరు అందుతున్నదా లేదా, పోషక పదార్థాలు సకాలంలో అందిస్తున్నారా అనే అంశాలపై ఆమె ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్శన సందర్భంగా నర్సరీ వర్కర్లతో చర్చించారు. వారు మొక్కల పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారికి వివరించారు. ముఖ్యంగా వేసవికాలంలో మొక్కలకు నీరు ఇవ్వడంలో తీసుకోవలసిన శ్రద్ధ, పోషక ఎరువుల వినియోగం, సేంద్రియ పద్ధతుల ప్రాధాన్యతల గురించి స్పష్టంగా అవగాహన కలిగించారు. ఈ సందర్శన అనంతరం నర్సరీ అభివృద్ధి కోసం కొన్ని కీలక సూచనలు చేశారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కల పాత్రను వివరించడంతో పాటు, ప్రతి ఒక్కరు వాటిని సంరక్షించాలనే బాధ్యత తీసుకోవాలని అన్నారు

## పారిశుధ్య పనులను పరిశీలించిన కమిషనర్



**ఖమ్మం - మహా:** రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రాదేశిక సమస్యల పరిష్కారానికి నగర మున్సిపాలిటీ ముందస్తు చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో లకారం ప్రాంతంలోని బ్రిడ్జి నుండి మసీదు వరకు ఉన్న ప్రధాన కాలువను శుభ్రపరిచి , వెడల్పు చేసే పనులను మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య స్వయంగా సందర్శించి, ఇప్పటివరకు జరిగిన పనులను సమీక్షించారు. “వర్షాకాలంలో నగర ప్రజలు ఇబ్బందులు లేకుండా అన్ని ప్రాంతాల్లోని మురుగు కాలువలు, డ్రైనేజి వ్యవస్థను ముందుగానే పరిశుభ్రం చేయడం ద్వారా వరదల ప్రభావం లేకుండా చేయడమే మా లక్ష్యం” అని తెలిపారు. లకారం ప్రాంతంలో ప్రధాన కాలువ వెడల్పు చేయడం ద్వారా నీటి ప్రవాహం సులభంగా జరిగే అవకాశముందని, ఇది స్థానికుల ఆరోగ్యానికి మరియు సురక్షిత నివాసాలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ శాఖ ఉద్యోగులు, హాజరై పనుల పురోగతిపై కమిషనర్‌కు వివరాలు అందించారు.

# బీఆర్ఎస్ బహిరంగసభను విజయవంతం చేయండి

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం - మహా:** వరంగల్ లో ఈ నెల 27న జరుగనున బీఆర్ఎస్ బహిరంగ సభ కు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు.ఖమ్మం లోనీ భూరానపురం నందు గల 51వ డివిజన్ లో అయిన కార్యకర్తల సమావేశం లో పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను అన్నిటిలో విఫలం అయ్యిందని అయిన పేర్కొన్నారు. కాంగ్రెస్ ను గెల్పించిన ప్రజలే నేడు మోసపోయామని పెరుకుంటున్నారని, ఈ ప్రభుత్వం నీ గదే దీచేంతవరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.వరంగల్ లో జరుగనున బహిరంగ సభ కు అధిక సంఖ్యలో తరలి వచ్చి సభ నీ విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ జిల్లా నాయకులు శీలం శెట్టి వీరబద్రం 51వ డివిజన్ కార్పొరేటర్ శిలంశెట్టి రమాదేవి, బి ఆర్ స్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పెద్దమ్మతల్లి ఆలయంలో హైటెన్షన్



**కొత్తగూడెం - మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ పెద్ద మ్మతల్లి ఆలయంలో చోటు చేసుకున్న ఉద్రిక్తతలతో పవిత్ర క్షేత్రం ఉద్విగ్నతకు కేంద్రంగా మారింది. ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం నేపథ్యంలో స్థానిక రాజకీయ వర్గాలుభట్టివిక్రమార్క మరియు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుల మధ్య వాగ్వాదం చెలరేగింది. పాలకమండలిలో తమ ఊరికి చోటు దక్కలేదని అభాగ్యంగా భావించిన కేశవాపురం గ్రామ యువకులు పెట్రోల్ పోసుకొని ఆత్మహుతికి యత్నించడమే కాకుండా ఆలయ ప్రాంగణంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు రంగప్రవేశం చేసి వారిని అడ్డుకున్నారు. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు భారీ బందోబస్తు కల్పించిన పోలీసులు చివరికి ప్రమాణస్వీకారాన్ని ముగింపుకు తీసుకెళ్లగలిగారు. ఈ సంఘటన స్థానిక రాజకీయాల ఉగ్ర స్వరూపాన్ని మళ్లీ బయటపెట్టింది.

# ప్రమాదకరంగా స్పీడ్ బ్రేకర్లు

**మణుగూరు - మహా:** సమితి సింగారం పంచాయతీ కార్యాలయం సమీపంలో పీవీ కాలనీ రోడ్డులో రెండు రోజుల క్రితం ఆకస్మికంగా ఏర్పాటుచేసిన స్పీడ్ బ్రేకర్లు ప్రమాదాలకు నిలయంగా మారాయని వెంటనే వాటిని తొలగించాలని లేదా ప్రమాదాలకు ఆస్కారం లేకుండా వేగనిరోధకాలుగా పనిచేసే చిన్న పాటి బ్రేకర్లు ఏర్పాటు చేయాలని మణుగూరు ఏరియా సామాజిక సేవకులు కర్నె బాబురావు అధికారులను కోరారు. ప్రమాదాలకు నిలయంగా మారిన స్పీడ్ బ్రేకర్లను ఆయన సందర్శించారు. సమితి సింగారం పంచాయతీ కార్యాలయం మూలమలుపు వద్ద కాలనీ రోడ్డులో రెండు రోజుల క్రితం నిర్మించిన స్పీడు బ్రేకర్లు ఎలాంటి హెచ్చరికలు లేకపోవడంతో గమనించగా పలువురు గాయపడ్డారని ఓ కార్మిక నాయకుడు తెల్లవారుజామున కాలనీ ప్రయాణిస్తూ బ్రేకర్లను గమనించక ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురై తలకు గాయం కావడంతో సింగరేణి ఆసుపత్రికి తరలించారని ప్రస్తుతం సింగరేణి మెయిన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని అధికారుల అనాలోచిత నిర్ణయం పలువురు ద్విచక్ర వాహనాలు కిందపడి గాయాల పాలయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



# ఇంటర్ ఫలితాల్లో జిల్లా ప్రతిభ

## రాష్ట్రవ్యాప్తంగా మూడో స్థానంలో ఖమ్మం

## ఇంటర్ ఫలితాల్లో 76.81 శాతం ఉత్తీర్ణత

**ఖమ్మం - మహా:** 2025 ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఖమ్మం జిల్లా విద్యార్థుల ప్రతిభ ఓ అద్భుతగాథగా నిలిచింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల నుంచే అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదవడం అనేది ప్రభుత్వ విద్యా వ్యవస్థకు పరిపూర్ణ న్యాయం చేసిన ఘట్టంగా భావించాలి. ముఖ్యంగా బాలికలు సాధించిన అత్యద్భుత విజయాలు, రాష్ట్ర స్థాయిలో ఖమ్మం జిల్లా ప్రభుత్వ కళాశాలలు సాధించిన ఘనతలు ఇప్పుడు ప్రతి విద్యార్థి, తల్లిదండ్రుల్లో ఆశ, ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నాయి. ఈ ఫలితాల వెనుక కేవలం విద్యార్థుల ప్రయత్నమే కాదు, ఉపాధ్యాయుల అంకితభావం, విద్యాశాఖ సమన్వయంతో కూడిన ప్రణాళికాబద్ధమైన బోధనా విధానం, అధికారుల పర్యవేక్షణ కూడా కీలక పాత్ర పోషించాయి. ఫలితాల ప్రకటన అనంతరం రీ వెరిఫికేషన్, రీకౌంటింగ్, అడ్మిషన్ షెడ్యూల్ వంటి కీలక అంశాలపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయం నుంచి స్పష్టత ఇవ్వడం విద్యార్థుల భవిష్యత్తును మరింత నిర్దిష్టం చేస్తోంది. 2025 ఇంటర్ ఫలితాల్లో ఖమ్మం జిల్లా విద్యార్థులు అద్భుతంగా రాణించారు. ఇంటర్ ఫలితాల్లో ఖమ్మం జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. సెకండ్ ఇయర్లో 16919 మంది పరీక్షలు రాయగా 12996 మంది పాసయ్యారు. 76.81 శాతం పాస్ పర్సంటేజీ వచ్చింది. ఫస్ట్ ఇయర్ లో 17837 మందికి 12476 మంది పాసయ్యారు. పాస్ పర్సంటేజీ 69.94 శాతం. ఇది రాష్ట్రవ్యాప్తంగా మూడవ స్థానంలో నిలిచింది.

### ప్రభుత్వ కళాశాలల కీర్తికిరీటం

14,876 మంది విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల నుంచి పరీక్షలు రాయగా, అందులో 11,557 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇది 77.06 శాతం విజయశాతం. ప్రైవేట్ కళాశాలల కంటే ఇది దాదాపు 15 శాతం అధికం. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ పట్ల ప్రజలు పెంచుకున్న నమ్మకానికి ఇది ప్రత్యక్ష సాక్ష్యం. ప్రభుత్వ బాలికల కళాశాలల్లో 2,043 మంది పరీక్షలకు హాజరై, 1,439 మంది ఉత్తీర్ణులవడం ద్వారా 70.44 శాతం విజయశాతం నమోదు చేసింది. బాలికల విద్య, వారి స్వీయ సాధికారత పట్ల సమాజంలో పెరుగుతున్న ఆరాధనకు ఇది ప్రతిబింబం.

### ఫలితాల ప్రకటన అనంతరం కీలక సూచనలు

విద్యార్థులు తమ ఫలితాలపై అభ్యంతరం ఉంటే, ఒక్కో పేపర్‌కు రూ.600 చెల్లించి రీ వెరిఫికేషన్‌కు, ఒక్కో పేపర్‌కు రూ.100 చెల్లించి రీ కౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ ప్రక్రియ 23.04.2025 నుండి 30.04.2025 లోగా tsbie.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా చేయాల్సి ఉంటుంది.

### ఇంటర్మీడియట్ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల

22.05.2025 నుండి ఇంటర్మీడియట్ అడ్మిషన్ల ప్రక్రియ మొదలవుతుంది. దీనికై రెండవ సెషన్ అడ్మిషన్ల తేదీని కూడా త్వరలో వెల్లడించనున్నారు. తల్లిదండ్రులు , విద్యార్థులు స్కూల్ మార్పుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యా శాఖ మార్గదర్శకాల ప్రకారమే అడ్మిషన్లు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. పాఠశాలల నుంచి ర్యాంకుల పేరుతో అదనపు చార్జీలు వసూలు చేయడం గమనించినవారు వెంటనే డీఐఈఓ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# ప్రజల హక్కులకు భరోసా భూభారతి చట్టం

## అన్నపురెడ్డిపల్లిలో కలెక్టర్ పాల్గొన్న అవగాహన సదస్సు

**అశ్వారావుపేట/అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 22, మహా:** ప్రజల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టం భూమి యజమానుల హక్కులకు భరోసానిస్తుందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హాజరై మాట్లాడారు. భూభారతి చట్టం ద్వారా భూ రికార్డుల్లో పారదర్శకత పెరగనుందని, భూములపై ఉన్న వివాదాలు తేలిపోనున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రజలందరికీ భూమిపై న్యాయమైన హక్కులు కల్పించేందుకు ఈ చట్టం దోహదపడుతుందని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ భూముల నిర్వహణ, రిజిస్ట్రేషన్, హక్కుల పరిరక్షణలో విప్లవాత్మక మార్పులు




తీసుకురావాలన్న దృష్టితో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చట్టాన్ని రూపొందించిందన్నారు. ప్రజల హక్కులు వారి చేతుల్లోనే ఉండేలా ఈ చట్టం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, కాంగ్రెస్ నేతలు, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన పోషణ పక్ష వారోత్సవాలు



**నేలకొండపల్లి, ఏప్రిల్ 22 మహా:** అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించిన పోషణ పక్షం వారోత్సవాలు మంగళవారం తో ముగిశాయి. మండలం లోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం లో జరిగిన తిరుమలాయపాలెం ఐసీడీఎస్ ఏసీడీపీవో రత్నకుమారి ముగింపు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. అంగన్వాడీ కేంద్రాలలో అందించే సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రసన్నా, అక్షరాభ్యాసం కార్యక్రమం ను నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం ను తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన వంటలను తినాలని అన్నారు. కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం పౌష్టికాహారాల ను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ పి.నాగమణి, అంగన్వాడీ టీచర్ బీ.అన్నపూర్ణ, ఆయాలు, ఆశా కార్యకర్తలు, ఆయా లు, తల్లులు పాల్గొన్నారు.

## కనీస సౌకర్యాలు కల్పించకుంటే చర్యలు



**నేలకొండపల్లి, ఏప్రిల్ 22 మహా:** పెట్రోల్ బంక్లలో కనీస సౌకర్యాలు కల్పించకుంటే చర్యలు తప్పవని జిల్లా సివిల్ సప్లై అధికారి చందన్ కుమార్ హెచ్చరించారు. మండలం లోని తిరుమలాపురం గ్రామం వద్ద ఉన్న పెట్రోల్ బంక్ ను . మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. యాజమాన్యం కు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... జిల్లా లోని పెట్రోల్ బంక్ లలో వినియోగదారులకు ఇవ్వాల్సిన సౌకర్యాల ను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా సరే సహించేది లేదని హెచ్చరించారు. బంక్లపై వచ్చే ఫిర్యాదుల పై ఎప్పటికప్పుడు విచారణ చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు.వినియోగదారులు ఫిర్యాదుల ను బాక్సులో వేయవచ్చునని అన్నారు. ఏదైనా సమస్య, ఉంటే వెంటనే తమకు తెలియజేయాలని సూచించారు. ప్రతీ విషయం ను నోటీస్ బోర్డులో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం మండలం లోని వివిధ గ్రామాలలో ఉన్న రైస్ మిల్లులను తనిఖీ చేశారు. అక్కడి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సివిల్ సప్లై రెవిన్యూ ఇన్స్పెక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో సంచలన ఫలితాలు




**మహా భద్రాచలం:** పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో సంచలన ఫలితాలు నమోదయ్యాయి. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థినీ విద్యార్థులు చరిత్ర సృష్టించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కనివిని ఎరుగని మార్కులను సాధించారు. మంగళవారం ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన పరీక్ష ఫలితాలలో ఎంపీసీ విభాగంలో ఎం.డి తబస్సుమ్ 993/1000,జి. జ్యోత్స్న ప్రియ 993/1000, కొవ్వూరి జాహ్నవి ప్రియ 991/1000 మార్కులు సాధించి చరిత్ర సృష్టించగా బి. మోక్షిత 990/1000 అదేవిధంగా బైపీసీ విభాగంలో బి గ్లోరీ 992 /1000 మార్కులతో సంచలనాలను సృష్టించగా మొదటి సంవత్సరం ఫలితాలలో సైతం లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన భువన్ శ్రీ 468/470 ఎంపీసీ విభాగంలో రాష్ట్రస్థాయి ర్యాంకును కైవసం చేసుకున్నాడు. బైపీసీ విద్యార్థిని బిట్ల హాసిని 438/440 మార్కులతో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకును కైవసం చేసుకున్నారు. అనుభవం కలిగిన ఉత్తమ ఉపాధ్యాయులతో విద్యాబోధనను అందించడమే కాకుండా ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ చూపడం వల్లనే రాష్ట్రంలోనే అత్యుత్తమ ఫలితాలను లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల విద్యార్థులు సాధించగలిగారని ఆ సంస్థల డైరెక్టర్లు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, మాగంటి రమేష్ బాబు లు స్పష్టం చేశారు.

## ఆదివాసీలకు ఉపాధి కల్పించాలి



**మహా భద్రాచలం:** చర్ల మండలంలో ఇటీవల మంజూరైన సొసైటీ ఇసుక ర్యాంప్ ల్లో ఆదివాసీ ప్రజలకు ఉపాధి కల్పించాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు డిమాండ్ చేశారు. ఏజెన్సీలో పీసా చట్టం ఉల్లంఘన అవుతుందని ఇందుకు అధికారులు పాలకులే కారణం అని విమర్శించారు.సొసైటిల పేరిట మంజూరైన ఇసుక ర్యాంపుల్లో అధికార పార్టీ నాయకులకు ఏం పని అని నిలదీశారు. ఐటిడిఏ పీఓ, భద్రాద్రి జిల్లా కలెక్టర్ దృష్టిపెట్టాలని కోరారు. పీసా చట్టాలను అతిక్రమించి ర్యాంపులు తెచ్చుకుందే కాకుండా వాటిని రహస్యంగా ప్రారంభించడం ఏంటని ప్రశ్నించారు? ఈ విషయమై భద్రాచలం ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేశారు.

## నియోజకవర్గంలో త్రాగునీటి కొరత ఉండొద్దు



**మహా భద్రాచలం:** భద్రా చలం నియో జకవర్గం వ్యా ప్తంగా అన్ని గ్రామాలలో త్రాగు నీటి కొరత లేకుండా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అధికారు లను ఆదేశించారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. భద్రాచలం మండలానికి రు. 72 లక్షలు, దుమ్ముగూడెం కు కోటి 23 లక్షలు, చర్లకు రు. 69.50 లక్షలు మొత్తం రు.264.50 లక్షలు సమ్మర్ గ్రాంట్ నిధులు మంజూరు అయినందున మరమ్మతులు లేకుండా త్రాగు నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

## తహశీల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు



**నేలకొండపల్లి, ఏప్రిల్ 22 మహా:** షెడ్యూల్ ప్రకారం గ్రామ సభ జరిగే రోజున లేని రైతుల కోసం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకునేందుకు హెల్ప్ డెస్క్ ను తహశీల్ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్నట్లు పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్.రమేష్ సూచించారు. మండలం లోని బైరవునిపల్లి లో మంగళవారం జరిగిన రెవిన్యూ గ్రామ సభ ను సందర్శించారు. రిజిష్టర్ నమోదు ను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి ద్వారా రెవిన్యూ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. గ్రామ సభలో దరఖాస్తులు ఇవ్వలేని రైతుల కోసం ప్రత్యేకంగా తహశీల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరి, తహశీల్దార్ లు వి. వెంకటేశ్వర్లు, తఫ్జల్ హుస్సేన్, డిప్యూటీ తహశీల్దార్ ఇమ్రాన్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ఆలస్యం మధుసూధన్రావు, అల్లం రవి, వివిధ అధికారులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన గ్రీన్ భద్రాద్రి సభ్యులు

**మహా భద్రాచలం:** ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా గ్రీన్ భద్రాద్రి సభ్యులు భద్రాచలం జీవన్ హస్పిటల్, శ్రీ అభయాంజనేయ స్వామి పార్క్ ముందు కుండీలలో ఫైకస్ పాండా గోల్డ్ మొక్కలు నాటటం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ,మానవ మనుగడకు ఆధారమైన పుడమి ఋణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేనిదని, విరివిగా మొక్కలు నాటటం, ప్లాస్టిక్ నిషేధం, ఇంటికో ఇంకుడు గుంట వంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరు విధిగా చేపట్టాలని, అప్పుడే వాతావరణ అసమతుల్యత సమస్య నుండి బయటపడతామని అన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ అధ్యక్షులు లయన్ యేగి సూర్య నారాయణ, గౌరవ అధ్యక్షులు పర్యావరణ ప్రేమికుడు హరితమిత్ర లయన్ డా.గోళ్ళ భూపతిరావు పాల్గొన్నారు .

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ఆర్జేసి విద్యార్థులు



**ఖమ్మం - మహా:** ఇంటర్మీడియట్ బోర్డు మంగళ వారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఖమ్మం ఆర్జేసి విద్యార్థులు వారి ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. ఇందులో బైపిసి ప్రథమ సంవత్సరం విద్యార్థి ఎస్. భానుమతి 429/440 మార్కులు, బైపిసి ద్వితీయ సంవత్సరం విద్యార్థి కె. రాకేష్ 968/1000 మార్కులు సాధించారు. అదేవిధంగా సిఈసి ద్వితీయ సంవత్సరం విద్యార్థి పి. కార్తీక్ 938/1000, ఎంపిసి ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఎం. సతీష్ కుమార్ 943/1000మార్కులు సాధించారు.కాగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ అభినందించారు.ఈ కార్యక్రమం ఆర్జేసి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి, ఇంచార్జీ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలి



**మహా భద్రాచలం:** క్రికెట్లో అద్భుత ప్రతిభను చూపిస్తున్న భద్రాచలం క్రీడాకారులు జాతీయస్థాయిలో ఆడి భద్రాచలానికి గుర్తింపు తీసుకురావాలని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ లోకేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ అజీమ్ లు కోరారు. మంగళవారం బి సి ఎం బెస్ట్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ లోకేష్,షేక్ అజీమ్ లు మాట్లాడుతూ, బెస్ట్ క్రికెట్ అకాడమీ లో చిన్నారుల నుండి యువకుల వరకు అద్భుతమైన తర్ఫీదు ఇస్తున్నారని కొనియాడారు. అకాడమీలో శిక్షణ పొందిన క్రీడాకారులు అండర్ 14 అండర్ 18 విభాగాలలో రాణించి సత్తా చాటుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కోచ్ తేజ తో పాటు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాలికుంటు నివారణ వ్యాధి టీకాల




**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలంలో గత వారం రోజులుగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు సంబంధించిన టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి మద్దిబోయిన ఉపేందర్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సిబ్బంది గాలికుంటు వ్యాధి నివారణ సంబంధించిన టీకాలకు సంబంధించిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది శ్యామల, రవికుమార్, రేగళ్ల మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో సీపీఐ(ఎం) ధర్నా



**కారేపల్లి, మహా:** ప్రజాసమస్యలపై ప్రభుత్వం తాత్సర్యం చేస్తే సహించేది లేదని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం హెచ్చరించారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రజాసమస్యలపై నిర్వహించిన సర్వేలో వెలికి వచ్చిన సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. సీపీఐ(ఎం) కార్యాలయలం నుండి ప్రదర్శనగా మండల కార్యాలయానికి చేరుకుని ధర్నా నిర్వహించారు. ఈసందర్బంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ప్రజాసమస్యలు పరిష్కారం కావటం లేదన్నారు. గ్రామాలలో తిష్టవేసిన సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లోపించిందని విమర్శించారు.పారిశుద్యం, డ్రైనేజీ వ్యవస్థలు అస్తవ్యస్తంగా మారాయని, అంతర్గత రహదారులు సరిగా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడం, నిధులు ఇవ్వకపోవటంతో వీధి దీపాలు వెలిగించే నాధుడు లేకుండా పోయారన్నారు. ఏజన్సీ, అధిక జనాభ ఉన్న మండలంలో సరైన వైద్య సదుపాయాలు లేవని, కారేపల్లి పీహెచ్‌సీని 50 పడకల ఆసుపత్రిగా మార్చాలని డిమాండ్ చేశారు.

# నకిలీ ధృవీకరణాలు



**విద్యాశాఖలో రెగ్యులరైజేషన్ రగడ**

**వైరా నుండి వైరల్ అవుతున్న నియామక మోసం**

**రూల్ బుక్ చితిమంట ..ఖమ్మంలో నియామక బహిరంగం!**

**రెగ్యులరైజేషన్ పేరుతో అర్హులకు అన్యాయం**

**ఖమ్మం - మహా:** ఖమ్మం జిల్లాలో ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయిలోని అనేక ప్రభుత్వ కళాశాలల్లో కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్దీకరణ పేరుతో నకిలీ ధృవీకరణల యథేచ్ఛ కొనసాగుతోంది. దీనిపై 'మహా' పత్రిక వెలుగులోకి తీసుకొస్తున్న వరుస విశ్లేషణాత్మక కథనాలు విద్యా వ్యవస్థను కుదిపేస్తున్నాయి. అర్హతలేని అభ్యర్థులు రెగ్యులర్ ఉద్యోగాలు పొందడం, రిజర్వేషన్ల నిబంధనలను ఉల్లంఘించడం, గుర్తింపు లేని సంస్థల్లో పనిచేసిన అనుభవాలను ప్రాతిపదికగా మలచడం %-% ఇలా ఒక్కో అంశం బయటపడుతుండటంతో జిల్లా వ్యాప్తంగా అధికారుల పాత్రపై అనుమానాల మేఘం కమ్ముకుంటోంది.

### వైరా అధ్యాపకురాలు దాచిన చరిత్ర 'మహా' వెలుగులో..

చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వర్తించి, నిరుత్సాహకర కారణాలతో తొలగింపునకు గురైన హిందీ అధ్యాపకురాలు, ప్రస్తుతం వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తూ రెగ్యులరైజేషన్ పొందినట్టు వెలుగులోకి వచ్చింది. ఈ సమాచారాన్ని 'మహా' వెల్లడించగానే విద్యాశాఖలో అలజడి రేగింది. సర్వే పత్రాల్లో సమాచారాన్ని మార్పు చేసి, గతాన్ని నిషేధించి రెగ్యులర్ ఉద్యోగం పొందడం, అధికారం దుర్వినియోగానికి స్పష్టమైన నిదర్శనంగా భావిస్తున్నారు విద్యా రంగ నిపుణులు.

### గోదావరి కాలనీ అధ్యాపకురాలు

ఖమ్మం నగరంలోని గోదావరి కాలనీలో పనిచేస్తున్న ఓ అధ్యాపకురాలు పదేళ్ల పూర్తికాని సేవను ప్రాతిపదికగా చూపించి, రెగ్యులరైజేషన్ పొందినట్లు సమాచారం. దీనిపై ఉన్నతాధికారులు స్పందించకపోవడం, వారిలో తడబాటు స్పష్టంగా కనిపిస్తోంది. రూల్ బుక్‌ను పక్కనపెట్టి, ఆకతాయి నిర్ణయాలతో ఎలా ఉద్యోగాల మంజూరు జరిగిందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

### గుర్తింపు లేని కళాశాలల అనుభవంతో రెగ్యులరైజేషన్?

తిరుమలపాలెం మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు దంపతులు, ఐకార్ గుర్తింపు లేని ప్రైవేట్ కళాశాలల అనుభవాన్ని ఉపయోగించి రెగ్యులరైజేషన్ పొందినట్లు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. దీనిపై స్పందించాల్సిన అధికారులు మౌనం వహించడం వెనుక రాజకీయ ప్రభావాలే ఉన్నాయన్న అభిప్రాయం ప్రజల్లో బలపడుతోంది.

### రోస్టర్ విధానానికి తూట్లు ఎస్సీ స్థానం బీసీ అభ్యర్థికి!

ఖమ్మం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో, ఎస్సీ మహిళల కోసం ప్రత్యేకంగా ఉన్న ఖాళీని బీసీ అభ్యర్థికి కట్టబెట్టడం చట్ట ఉల్లంఘనగా భావిస్తున్నారు విద్యా న్యాయనిపుణులు. దీనితో పాటు, అదే అధ్యాపకుడు ఉద్యోగంలో కొనసాగుతూనే మరో కళాశాలలో బీఈడీ పూర్తిచేసినట్టు వెల్లడవడంతో విద్యార్థి సంఘాలు పోరుబాట పట్టాయి. "ఉద్యోగంలో ఉండగానే సాధించిన విద్యార్హతలు ఎలా చెల్లుబాటు అవుతాయి?" అని వారు అధికారులను నిలదీస్తున్నారు.

### తప్పుడు ధృవీకరణ పత్రాల వల్ల అర్హుల కు అన్యాయం...

నిజమైన అర్హులు ఉద్యోగావకాశాల కోసం ఎదురుచూస్తుంటే, నకిలీ ధృవీకరణ పత్రాలతో కొంతమంది అభ్యర్థులు రెగ్యులరైజేషన్ పొందిన వాస్తవం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. జీవో 16 వంటి పాలసీలను లబ్ధిదారులుగా మలచి, బలమైన లాబీల సాయంతో ఉద్యోగాలను లబ్ధి చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియామకాల్లో పారదర్శకత లేదన్న వాదన బలపడుతోంది.

### అన్యాయాలపై చర్యలే ప్రజలకు న్యాయం...

ప్రజాస్వామ్యంలో అధికార వ్యవస్థ పట్ల విశ్వాసం కొనసాగాలంటే, ఇటువంటి అక్రమాలపై నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకోవడమే మార్గమని నిపుణులు సూచిస్తున్నారు. 'మహా' పత్రిక బయటపెడుతున్న వాస్తవాలు ప్రజలకు గళంగా నిలుస్తున్నాయి. దోషులను శిక్షించి, నిర్దోషులను రక్షించాలన్న ప్రజల ఆకాంక్ష ప్రభుత్వానికి స్పష్టంగా వినిపించాలి.

FOLLOW: @ANNTELUGU
23-4-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి
- భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి
- ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25% రాయితీ గడువు పొడిగింపు ఉండదు
- ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్‌పై కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 22 (మహా): పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫిరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు.

### ఇసుక కొరత రాకుండా చూడాలి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడెల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు.

### 5 లక్షల వరకు సబ్సిడీ

వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు.

## ప్రభుత్వ విద్య పరిరక్షణకు పోరాటం




కారేపల్లి, మహా: ప్రభుత్వ విద్యతోనే సమాజంలోని వివక్షత పెకిలించటం సాధ్యమని, ప్రభుత్వ విద్య పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ లు ఉద్యమిస్తున్నాయని డీవైఎఫ్ఐ రాష్ట్రకమిటీ సభ్యులు చింతల రమేష్అన్నారు. ఖమ్మంలో ఈనెల 25,26,27 తేదీలలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 5వ మహాసభల జయప్రధానికి కారేపల్లి మండల కేంద్రాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చింతల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి సారి ఖమ్మంలో విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు జరుతున్నాయన్నారు. ఈ మహాసభలకు రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన 33 జిల్లాల ప్రతినిధులు వస్తున్నారనిస వీరితో పాటు రాష్ట్ర, సెంట్రల్ యూనివర్సిటీల నుండి ఎంపికైన ప్రతినిధులు హాజరువుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైయఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు దొంతు గణేష్, ఉపేంద్రచారి, సాయి, జగదీష్, జానీ, నవీన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం అర్హుల జాబితా రూపొందించాలి

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 22 (మహా): రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో రాజీవ్ వికాసం దరఖాస్తుల పరిశీలన మార్గదర్శకాలపై సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకు మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఎంపీడీవోలు, బ్యాంకు మేనేజర్లు కమిటీ సభ్యులు తమ మండలాల్లోని కార్యాచరణ రూపొందించుకొని ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారి జాబితా రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు మరియు బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థుల ప్రతిభ

నేలకొండపల్లి, ఏప్రిల్ 22 మహా: స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కు చెందిన విద్యార్థుల ప్రతిభ చూపారు. ద్వితీయ సంవత్సరంలో 73 మంది విద్యార్థులకు గాను, 66 మంది విద్యార్థులు 90 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ విభాగం లో రూపా శ్రీ అనే విద్యార్థిని 984, సీహెచ్.రమ్య 970 లు సాధించారు. బైపీసీలో శిల్పా 963, ప్రవల్లిక 937, సమీరా 937 మార్కులు సాధించారు. అదే విధంగా ప్రథమ సంవత్సరం విద్యార్థినులు 77 మంది విద్యార్థులకు గాను, 83 శాతం 64 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ లో పి.ధనలక్ష్మి 468, యం. ధరణి 465, నిఖిల 463, మార్కులు సాధించారు. బైపీసీలో వెన్నల,427, సంజన 424, మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ యం.పద్మావతి, ఆద్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మొదటి సంవత్సరం లో మొత్తం 117 మంది విద్యార్థులకు గాను, 73 మంది ఉత్తీర్ణత తో 62 శాతం సాధించారని, అదే విధంగా ద్వితీయ సంవత్సరంలో 124 మందికి గాను, 78 మది ఉత్తీర్ణత తో 63 శాతం సాధించారని ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు.

## పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్‌కు చర్యలు

ఖమ్మం, ఏప్రిల్ -22:మహా: పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిర మహిళా డెయిరీ, సదరం క్యాంపు ల నిర్వహణ, వితంతు పెన్షనులపై జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా మహిళా డైరీ స్థాపన, పాడి పశువుల యూనిట్లకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి అయినందున, పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాల దిగుబడి ఎక్కువగా ఇచ్చే గేదెలను ఎంపికచేయాలన్నారు.

## పాఠశాల వార్షికోత్సవ సభలో ఎంఎల్ఏజారె

దమ్మపేట ,ఏప్రిల్ 22 మహా : విద్యార్థులు కేవలం చదువుల్లోనే కాకుండా వివిద రంగాల్లో తమ ప్రతిభను కనబరచాలని ,తద్వారా పాఠశాల కు ,తమ గ్రామానికి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉషారాణి ,ఉపాధ్యాయ సిబ్బంధి ఎం.ఎల్.ఏ ను శాలువాతో సత్కరించారు. అనంతరం వివిద పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థలకు బహుమతులు అందించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు పలువురు ని ఆహ్లాదపరిచాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,గ్రామపెద్దలు ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దోసిళ్ళపల్లి పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం

**చర్ల, మహా:** చర్ల మండలంలోని ఎంపీ యుపిఎస్ దోసిళ్ళ పల్లి స్కూల్ నందు పాఠశాల వార్షికోత్సవమును మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ సమావేశానికి మండల విద్యాశాఖ అధికారి పి. వి రమణ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. జీవితంలో పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్య అవసరమని విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి మౌలిక వసతులను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయురాలు వాణిశ్రీ మాట్లాడుతూ తమ పాఠశాల నందు ఆహ్లాదకరమైన వాతావరణం లో ఎటువంటి ఒత్తిడి లేని చక్కని విద్యను విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ,విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి పీవీ రమణ చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరిగినది. కార్యక్రమాని కి గ్రామ మాజీ సర్పంచ్ బాలకృష్ణ ,,పాఠశాల ఉపాధ్యాయులు ప్రవీణ్ , చక్రవర్తి , అశోక్ ,స్రవంతి, నరసింహారాజు, తల్లిదండ్రులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.





# సన్న బియ్యం లబ్ధిదారుడి ఇంట్లో ఎమ్మెల్యే భోజనం

**మణుగూరు, మహా:** గుండాల మండల పర్యటన లో భాగంగా లింగగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని చీమలగూడెం గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుడు కల్తి సారయ్య-వెంకటమ్మల ఇంట్లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారుడితో మాట్లాడుతూ సన్న బియ్యం పథకాన్ని వినియోగించుకోవడాన్ని అభినందించారు. ప్రతీ పేదవాడికి సన్న బియ్యం పథకం చాలా ఆసరాగా మారుతుందని ఈ పథకం ద్వారా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యం అక్రమ రవాణాలు తగ్గుతాయని తెలియజేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని పేదల ప్రభుత్వం అని ప్రతీ పేదవాడి కడుపు నింపడమే ప్రధాన లక్షంగా ఈ పథకం అమలు చేయడం జరిగిందన్నారు. భోజనం అనంతరం మంచి రుచి కరమయిన భోజనం పెట్టినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తు గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను



తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. మండల అన్ని శాఖల అధికారులు,పి ఎస్ ఆర్,పి వి ఆర్ యువసేన కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఖదీర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడెం ముత్యమాచారి, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, ఏ ఎం సి డైరెక్టర్ ఊకె బుచ్చయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దార అశోక్, సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య, పాయం గణేష్, యువజన నాయకులు సుతారి చంటి, జర్పుల సక్రు, బొర్ర వెంకటేశ్వర్లు, పూనెం లక్ష్మి, ఈసం భద్రయ్య, పల్లపు రాజేష్, పుష్పరాజ్, అలాగే ఆళ్ళపల్లి మండల నాయకులు వాసం శ్రీకాంత్, ఊళ్ళోజు భరత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోషణ్ అభియాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, మహా:** గుండాల మండల కేంద్రం లోని ఎంపీడీఓల్ కార్యాలయ ప్రాంగణం లో అంగన్వాడీ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన పోషణ్ అభియాన్ కార్యక్రమం లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం గర్భిణీ లకు, పిల్ల తల్లులకు పోషక ఆహారం ఎలా ఇవ్వాలి ఎలాంటి జాగ్రత్త లు తీసుకోవాలో ప్రతీ ఒక్కరికి తెలియజేసే బాధ్యత మీపై ఉందని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతీ ఇంటికి ఈ కార్యక్రమం మీ ద్వారానే వెళ్లాలని అంగన్వాడీ టీచర్స్ ని కోరడం జరిగింది. అనంతరం గర్భిణీలకు శ్రీమంతం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ టీచర్స్, అన్ని శాఖల మండల అధికారులు, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# గురుదేవ్ పాఠశాలలో ఘనంగా భారత్ స్కౌట్ అండ్ గైడ్స్

**చర్ల, మహా:** గురుదేవ్ విద్యాలయం లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ ప్రదానోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ స్కౌట్ కమిషనర్ యు.ఆనంద్ కుమార్ , స్కౌట్స్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ ఎం. శ్రీనివాస్ , డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ శ ఎం.భరతమాత, స్కౌట్స్ ట్రైనింగ్ కమిషనర్ పి.వెంకట రమణ మరియు ఆర్గనైజింగ్ కమిషనర్ జి. చలపతి హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పరిటాల వెంకటరమణ, చర్ల సి.ఐ ఎ.రాజు వర్మ , ఎస్సై ఆర్. నర్సిరెడ్డి , ఎస్సై పి.కేశవ రావు కార్యక్రమానికి విచ్చేశారు. వీరందరికీ కలర్ పార్టీ సాదర స్వాగతం తెలిపారు. రాజువర్మ , ఎం. ఇ .ఓ వెంకటరమణ స్కౌట్స్ పతాకావిష్కరణ చేశారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పతాక గీతం, ఆపై ప్రార్థనా గీతం ఆలపించారు. కబ్స్, బుల్ బుల్స్ అండ్ స్కౌట్స్ బర్డ్స్ చే వందన స్వీకారం ఇవ్వబడింది. తరువాత స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆవిష్కర్తలైన బెడెన్ పావెల్, లేడీ బెడెన్ పావెల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం.ఇ.ఓ మాట్లాడుతూ గురుదేవ్ స్కూల్లో పిల్లల మానసిక, శారీరక వికాసానికి దోహదపడే ఈ స్కౌట్స్ అండ్ గైడ్స్ లో విద్యార్థులను భాగస్వాములను చేయడం సంతోషదాయకం అని తెలుపుతూ ప్రధానోపాధ్యా యులు హెచ్.జి.వి. ప్రసాద్ అభినందించారు. ఎం. ఇ.ఓ , రాజువర్మ , , డిస్ట్రిక్ట్ స్కౌట్స్ అండ్ గైడ్స్ టీం వారు విద్యార్థులకు సర్టిఫికెట్ లను ప్రధానం చేశారు.



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గురుదేవ్ విద్యాలయంలో ఇంత మంది విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ లో పాల్గొనడం సంతోషదాయకమని ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో అకడమిక్ కో ఆర్డినేటర్స్ ఎం.వి. ఎస్. సుబ్రమణ్యం, జి. శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ప్రజాస్వామిక విప్లవమే లక్ష్యంగా పనిచేయాలి



**కామేపల్లి ఏప్రిల్ 22 - మహా:** ప్రజలందరూ నేటి పరిస్థితులలో చైతన్యమై నూతన ప్రజాస్వామ్యం విప్లవం వర్ధిల్లాలి అనే విధంగా లక్ష్యంతో ముందుకు సాగాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ అన్నారు, మంగళవారం ఆ పార్టీ ఆవిర్భావం దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోముచ్చర్ల గ్రామంలో సబ్ డివిజన్ నాయకులు అంగోత్.బాబు జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం జరిగిన సమావేశంలో కోలా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భూమి, భుక్తి, ఈ దేశ విముక్తి కోసం 1969లో రివిజనిస్టుల నుండి విప్లవకారులు విడువడి నూతన ప్రజాస్వామిక విప్లవమే లక్ష్యంగా, ప్రతిఘటన పోరాట సిద్ధాంత వెలుగులో విప్లవకారులు పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కామేపల్లి సబ్ డివిజన్ నాయకులు కోలా అప్పారావు, సిరిపురపు సూర్యం, ఆంగోతు లాలు, సోమనబోయిన ఉపేందర్, గుగులోతు భీమ్ సింగ్, కోలా దర్గయ్య, ధర్మసోత్ రాము, జర్పుల సామ్యానాయక్, రాము, జంగం వెంకన్న, కోలా జగదీష్, ప్రసాదు, సాయిలు, చిన్న, నాగయ్య, రమేష్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## సీఐటియు నేత పోతర్ల ప్రసాద్ మృతి



**కారేపల్లి, మహా:** మున్సిపాల్టి వర్కర్స్ యునియన్ (సీఐటీయు) పోతర్ల ప్రసాద్(38) సోమవారం మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తుదిశ్వాస విడిచారు. ఖమ్మం మున్సిఫల్ కార్పొరేషన్‌లో కార్మికుడిగా పని చేస్తూ ఖమ్మం టూటౌన్‌శాఖ సభ్యుడైన పోతర్ల ప్రసాద్ మృతదేహానికి మంగళవారం కారేపల్లి మండలం మాణిక్యారంలో అంత్యక్రియలు జరిగాయి.

## హామీల అమలులో సర్కారు విఫలం




**దమ్మపేట ,ఏప్రిల్ 22 మహా :** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య విమర్శించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో పలు సమస్యలు గురించి వివరిస్తూ ఇన్ చార్జి తహాశీల్దార్ వాణి కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి దాదాపు గా 16నెలలు కావస్తున్నా రైతులకు రుణమాఫీ విషయంలో హామీలు నెరవేర్చలేదన్నారు.రైతుబంధు కూడా 50శాతం రైతులకే అందింది తప్ప గవరికీ ఒరింగేది లేదన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ,నిరుద్యోగ భృతి , వృద్ధాప్య పెంచన్లు పెంచడం , వంటి అనేక హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. కార్యక్రమంలో మంథల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు ,మాజీ కార్యదర్శి దొడ్డా లక్ష్మీ నారాయణ ,రావుల శోభన్ బాబు , కొప్పంల శ్రీనివాస్ ,దండు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యతో పాటు అన్నిరంగాల్లో ప్రతిభ కనబరచాలి

**దమ్మపేట ,ఏప్రిల్ 22 మహా:** విద్యార్థులు కేవలం చదువుల్లోనే కాకుండా వివిద రంగాల్లో తమ ప్రతిభను కనబరచాలని ,తద్వారా పాఠశాల కు ,తమ గ్రామానికి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టాలని అశ్వారావుపేట శాసనసబ్యులు జారే ఆదినారాయణ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు ఉషారాణి ,ఉపాధ్యాయ సిబ్బంధి ఎం.ఎల్.ఏ ను శాలువాతో సత్కరించారు. అనంతరం వివిద పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థలకు బహుమతులు అందించారు. విద్యార్థులు చేసీన సాంస్కృతిక నృత్యాలు పలువురు ని ఆహ్లాదపరిచాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,గ్రామపెద్దలు ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఆర్‌టిసి ట్రైల్ రన్‌లో ఎమ్మెల్యేపాయం

**మణుగూరు ,మహా:** గుండాల మండల పర్యటన లో భాగంగా ఎన్నికల అప్పుడు ఇచ్చిన హామీ మేరకు గుండాల నుండి ఇల్లందు వయా గలభ, వెన్నలబైలు, శెంబునిగూడెం, శెట్టుపల్లి మరియు కొమరారం మీదుగా ఆర్ టి సి బస్ సౌకర్యం కల్పించడం కొరకు ఆర్ టి సి ట్రయిల్ రన్ లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మండల అధికారులందరిని వెంట పెట్టుకుని బస్ ప్రయాణం చేసి ప్రయాణం సులభ తరం చేయుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, రోడ్డు మరమ్మతు గురించి అలాగే దారికి అడ్డంగా ఉన్నటువంటి చెట్ల కొమ్మలు తీసివేయాలని అలాగే అక్కడక్కడ రోడ్డు కి ఇరువైపులా ఉన్న గోతులను పూడ్చాలని అధికారులను ఆదేశించారు. అలాగే మార్గ మధ్యలో ఉన్న రెండు ఘాటు రోడ్లకు తగిన సైడ్ వాల్ నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులు ఎంత త్వరగా పనులు పూర్తి చేపిస్తే సంబంధిత మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి రోజుకి రెండు పర్యాయాలు బస్ సౌకర్యం కల్పిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడెం ముత్యమాచారి, ఖదీర్, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, డైరెక్టర్ ఊకె బుచ్చయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దార అశోక్, సీనియర్ నాయకులు పాంబోయిన ముత్తయ్య, పాయం గణేష్, యువజన నాయకులు సుతారి చంటి, జర్పుల సక్రు, బొర్ర వెంకటేశ్వర్లు, పూనెం లక్ష్మి, ఈసం భద్రయ్య, పల్లపు రాజేష్, పుష్పరాజ్, అలాగే ఆళ్ళపల్లి మండల నాయకులు వాసం శ్రీకాంత్, ఊకోజు భరత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ని నమ్మే పరిస్థితి ప్రజల్లో లేదు



**కారేపల్లి, మహా:** ప్రజా సమస్యల పరిష్కారం కన్న తమ పదవులు కాపాడుకోవటానికి ప్రభుత్వ పెద్దలు తపన పడుతున్నారని వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ విమర్శించారు. ఈ నెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ 25వ అవిర్భావ బహిరంగసభకు జయప్రదానికి కారేపల్లిలో సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజలలో తీవ్ర అసంతృప్తి మొదల్కెందన్నారు. 10 ఏండ్లు సుఖశాంతులలో ఉన్న ప్రజలను కాంగ్రెస్ పాలనలో కష్టాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, మాజీ జడ్పీటీసీలు ఉన్నం వీరేంధర్, వాంకుడోత్ జగన్, నాయకులు జడల వెంకటేశ్వర్లు, హన్మకొండ రమేష్, బుడిగ ప్రభాకర్, అజ్మీర నాగేశ్వరరావు, ధర్మసోత్ శంకర్, జర్పుల హచ్చు, బానోత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
23-4-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# నేను రైతుల పక్షం

- రైతులు ఇబ్బంది పడుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు
- మేడేపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్
- నిర్వహణ సక్రమంగా లేదంటూ అధికారులపై అగ్రహం
- అన్నదాతకు నష్టం కల్గితే సహించేది లేదు
- మిల్లరు కాలయాపన చేస్తూ రైతులను ఇబ్బంది పెట్టవద్దు
- రైతులు నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలి

**ముదిగొండ ఏప్రిల్ 22 మహా:** కొనుగోలు కేంద్రంలో రైతులు ఇబ్బంది పడుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ అగ్రహా%శీ% వ్యక్తం చేశారు.మండలంలోని మేడేపల్లి సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రాయల నాగేశ్వరావుతో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో అకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా ధాన్యం కొనుగోలు తీరుతోపాటు, తేమ శాతం,మిషన్ను ఆయన నిశితంగా పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రాలకు రైతుల వద్ద నుంచి వచ్చిన వెంటనే ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలించి పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.కొనుగోలు సక్రమంగా లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు ఏం చేస్తున్నారంటూ,తమాషాకు మీటింగులు పెడుతున్నామంటూ..కలెక్టర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం ద్విచక్ర వాహనంపై ప్రయాణించి ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రానికి వెళ్లి నిర్వహణ,రిజిష్టర్లు,ధాన్యం తేమశాతం,గన్నీ బ్యాగులను పరిశీలించారు.ధాన్యం కొనుగోలుపై పలుమార్లు మిల్లలకు సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని,ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటు చేసి టార్పాలిన్ పట్టాలు,గన్నీ బ్యాగులు ఎన్ని ఉన్నాయో, వివరాలు ఉంచాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన,రైతుల పంటల కొనుగోలుపై కాలయాపన చేస్తున్నారని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట ముదిగొండ తహసీల్దార్ సునీత ఎలిజిబెత్,మండల వ్యవసాయ అధికారి టి వేణు యాదవ్,ఆర్ఐ వహీదా,మేడేపల్లి సొసైటీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్,గ్రామ మాజీ సర్పంచ్ లు కొత్తపల్లి నాగలక్ష్మి,సామినేని రమేష్,అధికారులు పలువురు రైతులు పాల్గొన్నారు.

### తాలు పేరున 5 శాతం కోత విధిస్తున్నారు..

**రైతులు పలు సమస్యలు కలెక్టర్కు చెప్పారు. తేమశాతం తక్కువ వచ్చినా తూకం వేయట్లేదని,ధాన్యం బస్తాలు లోడ్లు ఎత్తటం లేదని,తాలు పేరున 5 శాతం కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మిల్లర్ 16:38 రకం ధాన్యాన్ని తీసుకోవడం లేదని,ఇవి దొడ్డు రకం బియ్యమని అంటున్నారని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారమే తాము పంట సాగు చేసామని,ధాన్యం కొనుగోలు సమయంలో ఇలా అనటం ఏమిటని రైతులు జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ కు వివరించారు.వెంటనే సివిల్ సప్లై అధికారులతో ఫోన్లో కలెక్టర్ మాట్లాడారు. ధాన్యం కొనుగొలు చేయని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు**

# ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వం కళాశాల హవా

**కూసుమంచి, ఏప్రిల్ 22,మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో కూసుమంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి మార్కులతో హవా కొనసాగించారు అత్యధిక స్కోరు సాధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే బెస్ట్ మార్కులు సాధించిన కళాశాల గా గుర్తింపు పొందారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అహర్నిశలు కృషి ఫలితంగా ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థాపించబడినది. ప్రజలకు నాణ్యమైన విద్య అందించాలనే మహత్తర లక్ష్యంతో ఈ కళాశాల ఆగస్టు%-%సెప్టెంబర్ 2024లో అడ్మిషన్లు తీసుకొని విద్యార్థులకు విద్య అందించడం ప్రారంభించినది. అతి తక్కువ సమయంలోనే ప్రిన్సిపల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కృషి ఫలితంగా ఈ విద్యా సంవత్సరం 2024%-%25లో మొదటి సంవత్సరం ఫలితాలు విజయవంతంగా ప్రకటించబడ్డాయి. ఈ ఫలితాలు కళాశాల విద్యా ప్రమాణాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ప్రజలకు వినూత్న విద్యా అవకాశాలను అందించేందుకు కృషి చేస్తున్న మంత్రికి, కళాశాల అధ్యాపక బృందానికి, విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, ఈ కళాశాల మరింత అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నాము. ఎంపీసీ గ్రూపు నుంచి పి.భార్గవి ఎంపీసీ (409/470), వు.విజయ్(368/470), బైపీసీ గ్రూపు నుంచి ఎం.ప్రహర్షిక(296/440), డి.రోషిన్ (243/440), సీఈసీ గ్రూపు నుంచి సీహెచ్. రవిశంకర్(342/500), హెచ్ఈసీ గ్రూపు నుంచి ఎన్. సారిక(230/500) మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారు.

# వడ దెబ్బకు మహిళ మృతి



**కారేపల్లి, మహా:** చేను పనులకు వెళ్ళిన మహిళ వడ దెబ్బ తగిలి మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం బాజుమల్లాయిగూడెంలో మంగళవారం చోటుచేసుకుంది. బాజుమల్లాయిగూడెంకు చెందిన అర్వపల్లి దేవేంద్ర(48) కూలీ పనులకు వెళ్తుంది. ఈక్రమంలో సోమవారం పనులు వెళ్ళి వచ్చిన దేవేంద్రకు వడ దెబ్బతగిలి వాంతులు అయ్యాయి. ఇంటి వద్దనే వైద్య చేయించుకుంటున్న అమెకు పరిస్థితి విషమించి సోమవారం రాత్రి మృతి చెందింది. మృతురాలికి భర్త శ్రీను, ఇద్దరు కుమార్తులు ఉన్నారు. చిన్న కూతురు వివాహం మే 9న జరగనుండగా తల్లి దేవేంద్ర మృతి చెందటంతో కుటుంబ సభ్యులు విలపిస్తున్న తీరు కలిచివేసింది. దేవేంద్ర మృతితో గ్రామంలో విషాదచ్చాయలు నెలకొన్నాయి.

# నర్సింశెట్టి చరణ్ తేజకు సివిల్‌లో 231వ ర్యాంక్



**చింతకాని, ఏప్రిల్ 22(మహా):** మన దేశంలో అత్యంత కఠినమైన పరీక్ష యుపిఎస్సి నిర్వహించే సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్. తాజా సివిల్స్ ఫలితాల్లో చింతకాని మండలం నామవరం గ్రామానికి చెందిన నర్సిం శెట్టి చరణ్ తేజ్ 231 వ ర్యాంక్ సాధించారు. ముంబై ఐఐటీ నుండి బీటెక్ పూర్తి చేశారు. హరినాథ్, నాగమణి దంపతులకు రెండవ సంతానం చరణ్ తేజ్. చిన్నప్పటినుండి విద్యాభ్యాసం మొత్తం హైదరాబాదులోని నారాయణ కాన్సెప్ట్ స్కూల్, జూనియర్ ఇంటర్ చైతన్యాలో పూర్తి చేశారు. సివిల్స్ లక్ష్యంగా ఆన్లైన్లో కోచింగ్ తీసుకుంటూ రెండవ ప్రయత్నంలోనే 231 వ ర్యాంకును సాధించారు చరణ్ తేజ్. తండ్రి ప్రైవేట్ కంపెనీలో ఇంజనీరింగ్ గా పని చేస్తున్నారు, తల్లి ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. సివిల్స్ లో మ్యాథమెటిక్స్ ను ఇంటర్నేషనల్ రిలేషన్స్ ఆప్షనల్ సబ్జెక్టుగా తీసుకున్నారు.

# రైతుకు సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



**చింతకాని - మహా:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన నిధిని లబ్ధిదారులకు అందజేస్తూ ప్రభుత్వ స్పందనకు ఒక మంచి ఉదాహరణగా నిలిచిన సంఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా గోవిందపురం గ్రామానికి చెందిన దుంతుపోయిన రామయ్యకు రూ. 33,000 విలువైన చెక్కు అందజేయడం జరిగింది. ఈ చెక్కు అందజేసిన కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉమ్మినేని బాబు, కళ్యాణపు నాగేశ్వరరావు, సాధం కొండల్, ఆదుర్ మనోజ్ కుమార్, జట్టం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధుల సారథ్యంలో చెక్కు లబ్ధిదారుడికి అందజేయడం, ప్రభుత్వ సహాయాన్ని క్షేత్ర స్థాయిలో ప్రజలకు చేరవేయడంలో కీలకమైన అడుగుగా నిలిచింది. ఈ సందర్భంగా చెక్కు అందుకున్న లబ్ధిదారుడు మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఈ సమయంలో ప్రభుత్వం అందించిన ఈ సహాయం ఎంతో ఉపశమనం కలిగించిందని పేర్కొన్నాడు.

# లెనిన్ ఆశయాల బాటలో ముందుకు సాగాలి

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 22 (మహా):** మార్క్సిస్ట్ మహోపాధ్యాయులు రష్యా విప్లవ సాధకుడు కామ్రేడ్ లెనిన్ ఆశయాల బాటలో కార్మిక వర్గం ముందుకు సాగాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య పిలుపునిచ్చారు. లెనిన్ 155 వ జయంతి కార్యక్రమాన్ని మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి పెద్ద బోయిన సతీష్ అధ్యక్షతన మంగళవారం రైటర్ బస్తీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రష్యా దేశంలో జార్ ప్రభుత్వాన్ని కూల్చి, కార్మిక వర్గ రాజ్యాన్ని సాధించిన మహోన్నత వ్యక్తి లెనిన్ అని కొనియాడారు.



# 5 రోజులు ఎల్లో అలర్ట్

**ఖమ్మం - మహా:** తెలంగాణ రాష్ట్రం మరో ఐదు రోజులు అగ్నికి ఆజ్యం పోసినట్లుగా మండిపోనుంది. భారత వాతావరణ విభాగం జారీ చేసిన 'హీట్ వేవ్ స్పెషల్ బులిటెన్-06 (యెల్లో అలర్ట్)' ప్రకారం ఏప్రిల్ 22 నుంచి 26 వరకు వడదెబ్బ ప్రమాదం తీవ్రంగా పొంచి ఉంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 45 డిగ్రీల సెంటీగ్రేడ్‌కు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, మిగిలిన జిల్లాల్లోనూ 41-44 డిగ్రీల మధ్య ఉష్ణ తీవ్రత పెరుగుతోంది. ఇది ప్రజారోగ్యానికి ముప్పు వేస్తోంది. జాగ్రత్తలు తీసుకోకపోతే ఉక్కపోత వల్ల వృద్ధులు, చిన్నారులు, కార్మికుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంది. ఇదే తరహాలో కొనసాగితే రాష్ట్రం మొత్తం వేడి కాలాన్ని అతి క్లిష్టంగా ఎదుర్కొనాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో జిల్లాల వారీగా ఉష్ణోగ్రతలు, హెచ్చరికలు, ప్రజల పరిస్థితి, వైద్య నిపుణుల సూచనలపై విశ్లేషణాత్మకంగా ఈ కథనం. ఏప్రిల్ 22వ తేదీతో ప్రారంభమైన వడదెబ్బల ధాటికి ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరం భీం, మంచిర్యాల, నిజామాబాద్ జిల్లాల్లో 45 డిగ్రీల కన్నా ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో, "వార్నింగ్ (రెడ్ జోన్)" కింద ఈ ప్రాంతాలు చేరాయి. ప్రజలు పొద్దున్నే బయటకు వెళ్లడమే ఓ సవాల్‌గా మారింది. పల్లె, పట్టణాల్లో మిలమిలమంటూ రోడ్డుపై నడిచే ప్రజలకు నీడ, నీటి ఆశయంగా మారింది. హైదరాబాద్, రంగారెడ్డి, సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో 36-40 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నప్పటికీ, అర్ధరాత్రి దాకా చల్లదనం లేకపోవడం ప్రజలను తీవ్రంగా వేధిస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో తలనొప్పి, ఒళ్లు బద్ధకంగా మారడం, వేడి మైకం లక్షణాలతో చేరే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.

### భయపెడుతున్న గణాంకాలు

భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్ రూరల్, జయశంకర్ భూపాలపల్లి వంటి పశ్చిమ మరియు దక్షిణ జిల్లాల్లో ఉష్ణోగ్రత 41-44 డిగ్రీల మధ్య ఊగిసలాడుతోంది. ఈ వాతావరణంలో పొలాల్లో పనిచేస్తున్న వ్యవసాయ కార్మికులు, నిర్మాణ రంగ శ్రామికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### వడదెబ్బ నివారణకు ఆదేశాలు

ఇప్పటికే జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లకు వాతావరణ కేంద్రం స్పెషల్ బులిటెన్ జారీ చేయగా, అనేక జిల్లాల్లో ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య బయటికెళ్లవద్దని ప్రజలకు హెచ్చరికలు జారీ అయ్యాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ హెల్త్ సెంటర్ల వద్ద చల్లటి నీటి సరఫరా, ఔషధ నిల్వల ఏర్పాట్లు చేసేలా జిల్లా యంత్రాంగాలు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నాయి.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇంటర్ సెకండియర్ 72.43 శాతం ఫస్టియర్ 62.44 శాతం ఉత్తీర్ణత

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 22 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత మార్చిలో నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షలలో ఫస్టియర్ జనరల్, ఒకేషనల్ కలిపి 62.44 శాతం, సెకండియర్ 72.43 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బాలురు 2, 996 మంది పరీక్షలకు హాజరు కాగా 1,855 మంది ఉత్తీర్ణత, బాలికలు 4,083 మంది పరీక్షలకు హాజరు కాగా 3,190 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 8,866 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 6,422 మంది, ఒకేషనల్ బాలురు 763 మంది హాజరు కాగా 495 మంది ఉత్తీర్ణత, 1787బాలికలు హాజరు కాగా 1,377 మంది 72.43 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ జనరల్ మొదటి సంవత్సరం 3028, మంది బాలురు హాజరు కాగా 1,570 మంది బాలికలు 7, 215 మంది హాజరు కాగా 4,514 మంది ఒకేషనల్ విభాగంలో 860 మంది బాలురు హాజరు కాగా 402 మంది, 2,039 బాలికలు 1,265 మంది ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం జనరల్ ఇంటర్, ఒకేషనల్ మొత్తం మీద 9,254 హాజరు కాగా 5,779 మంది 62.44 శాతం ఉత్తీర్ణత సాధించారు.



## ఇంటర్ సెకండ్ ఇయర్ ఫలితాలలో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన గ్రీష్మ

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 22 (మహా):** కొత్తగూడెం పట్టణంలో గల శ్రీ నలంద జూనియర్ కళాశాలలో చదువుతున్న గొడుగు గ్రీష్మ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షా ఫలితాలలో ఎంపీసీ గ్రూపు నందు 993 మార్కులు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించడం పట్ల గ్రీష్మ ను కళాశాల యాజమాన్యం ఎంవి చౌదరి స్వీట్స్ తినిపించి అభినందించారు . ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం గ్రీష్మ తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు . గ్రీష్మ తండ్రి నరసింహారావు విద్యుత్ శాఖలో ఏ ఈ గా పనిచేస్తుండటం వల్ల విద్యుత్ శాఖ అధికారులు , బంధుమిత్రులు పలువురు గ్రీష్మ కు అభినందనలు తెలుపుతూ మంచిగా చదువుకోవాలని వారు ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో గ్రీష్మ తల్లిదండ్రులు పాల్గొన్నారు .





## 'కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుకు ముగిసిన తుది అంకం

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 22 (మహా):** కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలు, సుజాతనగర్ మండల పరిధిలోని కోమటిపల్లి, నిమ్మలగూడెం, మంగపేట, నాయకులగూడెం, సుజాతనగర్, నర్సింహసాగర్, లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీలను కలుపుతూ కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన కృషి తుది అంకానికి చేరింది. ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఆమోద తీర్మానం చేసిన చేసింది. ఈ తీర్మానంపై రాష్ట్ర గవర్నర్ మంగళవారం గెజిట్ జారీచేశారు. గెజిట్ జారీతో దాదాపు కార్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియ పూర్తయినట్లే, త్వరలో ప్రభుత్వం నుంచి జివో జారీ కానుంది. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుపై గెజిట్ జారీ కావడంతో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతోంది. కార్పొరేషన్ ఏర్పాటుపై పట్టుబట్టి సాధించిన శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుకు ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కుకు, జిల్లా ఇంచార్జి మంత్రి కోమటి రెడ్డికి, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుకు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్కు, ఇతర అధికారులకు కూనంనేని ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేషన్ ఏర్పాటుకు యెనలేని కృషి చేసిన కూనంనేని సాంబశివరావు కు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అభినందనలు తెలిపారు.

## జుజ్జులరావుపేట పాఠశాల ఘనంగా వార్షికోత్సవం

**కూసుమంచి, ఏప్రిల్ 22, మహా:** మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల జుజ్జులరావుపేట గ్రామంలో మంగళవారం పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఫోటోతో క్యాలెండర్ మండల ఎంఈఓ వీరస్వామి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రవీందర్ రెడ్డి చే ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు ,విద్యార్థి తల్లిదండ్రులు ,ఎస్ఎంసి చైర్మన్ సుభద్ర,గ్రామ సెక్రెటరీ రవిశంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారావు ఉపాధ్యాయులు యాకయ్య సునీత వీరబాబు పద్మ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈవో మాట్లాడుతూ... గవర్నమెంట్ పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలతో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా పనిచేస్తున్నాయని దీనిని ప్రతి తల్లిదండ్రులు గమనించి మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మాట్లాడారు. తదనంతరం పాఠశాల విద్యార్థులందరికీ ప్రోగ్రెస్ కార్డులు అందించడం జరిగినది.

